


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 175 పేజీలు - 08 వెల - 05/-

మంగళవారం 23-06-2026


మమతా బెనర్జీకి షాక్.. చైర్‌పర్సన్‌గా

**తొలగించిన రెబల్ వర్గం**



# మానవీయ కోణంలో పీజీఆర్ఎస్

# అర్జీల పరిష్కారం

**ఆర్టీజీఎస్ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం**




అమరావతి, జూన్ 22: పీజీఆర్ఎస్ సహా ప్రజల నుంచి వచ్చే అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...''ఉద్యోగులు వినూత్నంగా ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తాం. పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తాం. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలి. దీని ద్వారా పాలనపై ప్రజల్లో మంచి భావన కలుగుతుంది. మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు ఉద్యోగులు పాలనా పరంగా సామర్థ్యాలను పెంచుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పని విధానం మార్చుకోవాలి. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలుగుతాం. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయి పర్యటనలకు ప్రాధాన్యమివ్వాలి. ఏపీకి బలమైన మానవ వనరుల వ్యవస్థ అవసరం. పాలనలో సంస్కరణలపై ఉద్యోగులకు, అధికారులకు శిక్షణ ఇప్పించాం. పాత రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి పెద్ద టాస్క్ గా ఉండేది. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక సులభంగా వాటిని క్లియర్ చేయగలిగే పరిస్థితి ఉంది. వినూత్నంగా ఆలోచన చేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి.''అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.




మిగతా 2లో



## శివసేనలో మరోసారి చీలిక

- లోక్‌సభలో 9 నుంచి 3కి పడిపోయిన యూబీటీ బలం
- ఆపరేషన్ టైగర్ విజయవంతమైందన్న ఏక్‌నాథ్ షిండే
- అభివృద్ధి నిధుల కోసమే పార్టీ మారామంటున్న ఎంపీలు
- ఎన్నికల తర్వాత అమ్ముడుపోయారంటూ ఉద్ధవ్ ఫైర్

2లో

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరేకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలు సోమవారం ముఖ్యమంత్రి

## సాయికృష్ణ కేసులో పవన్ వ్యాఖ్యలపై అంబటి ఫైర్

- పవన్ ఏం చెప్పాలనుకుంటున్నారో ఆయనకే క్లారిటీ లేదన్న అంబటి
- ఏడు జన్మలెత్తిని తమను ఏమీ చేయలేరని వ్యాఖ్య
- పవన్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబును కోరుతున్నానన్న అంబటి



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం కేసు అంశంపై పవన్ చేస్తున్న వ్యాఖ్యలపై అంబటి అభ్యంతరం వ్యక్తం చేశారు. మిగతాది 2లో

## పవన్ పై వ్యాఖ్యలు...

**దువ్వాడ శ్రీనివాస్‌ను విచారిస్తున్న పోలీసులు**

● పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యల కేసు ● శ్రీకాకుళం జిల్లా కొత్తూరు పోలీస్ స్టేషన్ కు వచ్చిన దువ్వాడ ● దువ్వాడ అనుచరులను బయటే ఆపేసిన పోలీసులు



2లో

## 10 సూత్రాల అమలు.. సీఎం సమక్షంలో కీలక ఒప్పందం

**ప్రణాళికా విభాగంతో కేఆర్ఈఏ వర్సిటీకి చెందిన ఐఎఫ్ఎంఆర్ ఎంఓయూ**

- స్వర్ణాంధ్ర 2047 విజన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం
- 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- జీరో పావర్టీ, వాటర్ సెక్యూరిటీ, డీప్ టెక్ మిషన్లపై తొలుత దృష్టి
- పది సూత్రాల అమలుకు రాష్ట్రస్థాయి కమిటీ, వర్కింగ్ గ్రూపుల ఏర్పాటు



ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన 'స్వర్ణాంధ్ర 2047 విజన్' అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా నిర్దేశించిన పది సూత్రాలను సమర్థంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రణాళికా విభాగం, కేఆర్ఈఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ (ఐఎఫ్ఎంఆర్) మధ్య సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐఎఫ్ఎంఆర్ ప్రతినిధి కపిల్ విశ్వనాథన్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. మిగతాది 2లో



2

## క్యాన్సర్‌పై జాతీయ మిషన్ అవసరం: వెంకయ్య

● బసవతారకం ఆసుపత్రి సేవలను కొనియాడిన వెంకయ్యనాయుడు ● మారుతున్న జీవనశైలి వల్లే క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన ● విద్య, వైద్యం ఉచితంగా అందించడంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని సూచన ● క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వాలు తప్పనిసరి చేయాలని విజ్ఞప్తి ● బసవతారకం ఆసుపత్రి సేవలను అమరావతికి విస్తరించాలని కోరిక

బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సేవలు మహోన్నతమైనవని, స్వర్గీయ నందమూరి తారక రామారావు, బసవతారకం గార్ల స్ఫూర్తితో ఏర్పాటైన ఈ సంస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని భారత మాజీ

## నీటి వాటాపై రాజీ లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి



● నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఉత్తమ్ సమీక్ష ● తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్న ఉత్తమ్ ● జలవివాదాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు

తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్రాష్ట్ర జల వివాదాలపై ఫోకస్ పెట్టింది. సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు అత్యవసర సమీక్షా మిగతాది 2లో

## ఢిల్లీలో మీకు స్పెషల్ ట్రీట్మెంట్ నిజమేనా?

**అంటూ ఆర్నాబ్ గోస్వామి ప్రశ్న... సూటిగా బదులిచ్చిన లోకేశ్**



● ఢిల్లీలో టీడీపీకి ప్రత్యేక గుర్తింపుపై స్పందించిన నారా లోకేశ్ ● ఎక్కువ ఎంపీలుంటే మాట గట్టిగా వినిపించడానికి వీలవుతుందన్న ఏపీ మంత్రి ● అమరావతి పూర్తిగా స్వీయ-నిధులతో నిర్మించే ప్రాజెక్ట్ అని వెల్లడి

కేంద్రంలో ఎన్డీయే కూటమిలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్న నేపథ్యంలో, ఢిల్లీలో ఆ పార్టీకి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందన్న ప్రచారంపై ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టత ఇచ్చారు. న్యూఢిల్లీలో రిపబ్లిక్ టీవీ నిర్వహించిన కాంక్లేవ్‌లో ఎడిటర్-ఇన్-చీఫ్ ఆర్నాబ్ గోస్వామి అడిగిన సూటి ప్రశ్నకు ఆయన అంతే సూటిగా, వివరణాత్మకంగా సమాధానమిచ్చారు. "ఎన్డీయేలో మీరే అతిపెద్ద మిత్రపక్షం కాబట్టి, మీకు ఢిల్లీలో స్పెషల్ ట్రీట్‌మెంట్ లభిస్తోందన్న ప్రచారం నిజమేనా?" అని ఆర్నాబ్ ప్రశ్నించారు. దీనిపై లోకేశ్ బదులిస్తూ, "ఆర్నాబ్ జీ, ఎక్కువ మంది ఎంపీలు ఉండటం వల్ల మన మాట గట్టిగా వినిపించడానికి కచ్చితంగా ఉపయోగపడుతుంది. మిగతాది 2లో



## నేను కేసీఆర్‌లా కాదు.. సినిమా చూపిస్తా: కేటీఆర్

● ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కేటీఆర్ ● మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ ● సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం ● వచ్చే ఐదేళ్లు చిట్టి నాయుడుకి, ఆయన బృందానికి సినిమా చూపిస్తానన్న కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర

## డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..

# విచారణకు ఆదేశం

● జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టిప్పర్ ఢీకొని డీటీఓ వెంకన్న దుర్మరణం

● విచారణ జరపాలంటూ రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌కు రేవంత్ ఆదేశం

● వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సీఎం హామీ

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణలో ఉండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) ఎం. వెంకన్న ఘోర మరణం చెందిన ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర విచారణ జరపాలని రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌ను సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది. వెంకన్న మృతి పట్ల సంతాపం ప్రకటించిన సీఎం.. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డీటీఓ వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తామన్నారు. మిగతాది 2లో



# 10 సూత్రాల అమలు.. సీఎం సమక్షంలో కీలక ఒప్పందం



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 15 శాతం వృద్ధిరేటును సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. 2014-19 మధ్య కాలంలో 13.5 శాతం సగటు వార్షిక వృద్ధి రేటును (సీఏజీఆర్) సాధించామని, అయితే గత ఐదేళ్లలో వివిధ కారణాల వల్ల అది 11 శాతానికి పరిమితమైందని విశ్లేషించారు. ఇప్పుడు నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), వృద్ధిరేటు సాధనలో పది సూత్రాల మిషన్ సెల్స్‌ను ఏర్పాటు చేసి, వాటి పర్యవేక్షణ బాధ్యతలను ఐఎఫ్ఎంఆర్ చూస్తుంది. తొలిదశలో జీరో పావర్టీ (పేదరిక నిర్మూలన), వాటర్ సెక్యూరిటీ (జల భద్రత), డీప్ టెక్నాలజీ మిషన్లపై ఐఎఫ్ఎంఆర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయనుంది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, విధానపరమైన సూచనలు అందించడంతో పాటు, వినూత్న పద్ధతులను సిఫారసు చేస్తుంది. ఈ పది సూత్రాల అమలును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం రాష్ట్రస్థాయి కమిటీతో పాటు, మిషన్ వర్కింగ్ గ్రూపులను కూడా ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలోని అన్ని రంగాల అభివృద్ధికి డీప్ టెక్‌ను అనుసంధానం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఏఐ స్కిల్లింగ్, డ్రోన్ మ్యాపింగ్, ఆటోమొబైల్, మెటల్స్, స్టీల్, సెమీ కండక్టర్స్, రక్షణ రంగాల్లో కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని గుర్తుచేశారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలను సైతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేఆర్ఈఏ, ఐఎఫ్ఎంఆర్ ప్రతినిధులు, ప్రణాళికా విభాగం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మీకు స్పెషల్ ట్రీట్మెంట్ నిజమేనా?

ఎడిటర్-ఇన్-చీఫ్ ఆర్నాబ్ గోస్వామి అడిగిన సూటి ప్రశ్నకు ఆయన అంతే సూటిగా, వివరణాత్మకంగా సమాధానమిచ్చారు. "ఎన్డీయేలో మీరే అతిపెద్ద మిత్రపక్షం కాబట్టి, మీకు ఢిల్లీలో స్పెషల్ ట్రీట్‌మెంట్ లభిస్తోందన్న ప్రచారం నిజమేనా?" అని ఆర్నాబ్ ప్రశ్నించారు. దీనిపై లోకేశ్ బదులిస్తూ, "ఆర్నాబ్ జీ, ఎక్కువ మంది ఎంపీలు ఉండటం వల్ల మన మాట గట్టిగా వినిపించడానికి కచ్చితంగా ఉపయోగపడుతుంది. కానీ దానివల్ల రాష్ట్రానికి, నాకు వ్యక్తిగతంగా ఏం లాభం కలిగింది? ప్రధాని నరేంద్ర మోదీ గారితో కలిసి డిన్నర్ చేసే అవకాశం దొరికింది. ఆయన ఎంతో ప్రేమగా ఆతిథ్యం ఇచ్చారు. ఆయన దార్శనికత ఏంటో నాకు అర్థమైంది. కేంద్రం అద్భుతమైన పాలసీలు తీసుకొస్తుంటే, వాటిని అమలు చేయాల్సింది రాష్ట్రాలే. ఆ విషయంలో ఏపీ వేగంగా ముందుకెళుతోంది, అందుకే మాకు గుర్తింపు వస్తోంది" అని తెలిపారు.

### స్పీడే మా బలం

రాష్ట్ర ప్రభుత్వ పనితీరు వేగాన్ని వివరిస్తూ, "ఇతర రాష్ట్రాలు ఆలోచిస్తున్నప్పుడు, నేను రక్షణ మంత్రి వద్దకు వెళ్లి 'మాకు ప్రాజెక్ట్ ఇవ్వండి, భూమి సిద్ధంగా ఉంది' అని అడిగితే ఆయన ఎందుకు కాదంటారు? కేవలం 37 రోజుల్లో 600 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ఇచ్చింది. ఇదే మా స్పీడ్. వేగంగా పనిచేసే రాష్ట్రాల వైపే ప్రధాని కూడా చూస్తున్నారు. రాష్ట్రాలు పోటీ పడితేనే దేశం గెలుస్తుందని నా నమ్మకం" అని లోకేశ్ అన్నారు.

### చంద్రబాబే ఐటీ, ఆయనే ఏఐ

చంద్రబాబు ఐటీకి బ్రాండ్ అయితే, మీరు ఏఐకి బ్రాండ్‌గా మారుతున్నారా అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు లోకేశ్ చమత్కరిస్తూ, "మా ముఖ్యమంత్రి గురించి తెలిసిన వారికి అర్థమవుతుంది, ఆయన మాకు ఎలాంటి క్రెడిట్ వదిలిపెట్టరు. ఐటీ ఆయనే, ఏఐ ఆయనే, క్వాంటం కూడా ఆయనే. ఆయన చూపిన మార్గంలో పనులు పూర్తి చేయడమే నా కర్తవ్యం. చంద్రబాబు ఒక బ్రాండ్. ఆ బ్రాండ్ వల్లే గూగుల్ వంటి సంస్థల తలుపులు మాకు తెరుచుకున్నాయి. ఏడాదిలోపు డేటా సెంటర్‌ను దేశానికి అంకితం చేస్తాం" అని తెలిపారు. 'చంద్రబాబు నాయుడు 4.0' పాలన మునుపటి మూడు టర్మ్‌ల కంటే భిన్నంగా ఉంటుందని, 2024 బృందం అత్యద్భుతంగా పనిచేసిందని సీఎం చేత అనిపించుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

### అభివృద్ధి, వనరుల సమతుల్యత

డేటా సెంటర్లకు అవసరమైన నీరు, విద్యుత్ వల్ల స్థానిక అవసరాలకు ఇబ్బంది కలుగుతుందా అన్న ప్రశ్నకు బదులిస్తూ, "ప్రతి ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. డేటా సెంటర్లకు కావాల్సింది కేవలం 1.5 టీఎంసీలు మాత్రమే. పోలవరం పూర్తయ్యాక ఈ నీటిని వాడుకుంటాం. ఇక విద్యుత్ విషయానికొస్తే, రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ పుష్కలంగా ఉంది. 'వన్ గ్రిడ్' విధానం ద్వారా సరఫరా చేస్తాం" అని వివరించారు.

### రియల్-టైమ్ గవర్నెన్స్

రియల్-టైమ్ గవర్నెన్స్ అనేది మార్కెటింగ్ పదం కాదని, దాని ద్వారానే పాలనలో పారదర్శకత సాధ్యమని లోకేశ్ అన్నారు. "గత ఐదేళ్లలో పర్యవేక్షణ లోపించి రాష్ట్రంలో అక్షరాస్యత పడిపోయింది. కానీ ఇప్పుడు రియల్-టైమ్ డేటా ద్వారా ఏ పాఠశాలలో ఏ విద్యార్థి వెనుకబడ్డాడో అమరావతిలో కూర్చొని నేను తెలుసుకోగలను. ఈ పర్యవేక్షణ వల్లే ఈ ఏడాది 85,000 మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చారు" అని ఉదహరించారు.

### రాజకీయ ప్రవేశంపై ఆసక్తికర వ్యాఖ్యలు

రాజకీయాల్లోకి ఎందుకు వచ్చారని ఆర్నాబ్ అడగ్గా, లోకేశ్ ఒక ఆసక్తికరమైన సంఘటనను పంచుకున్నారు. "2004లో ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయిన ఏడాది తర్వాత, మా నాన్నగారితో ఒక పెళ్లికి వెళ్లాను. అక్కడ ఉన్న 5,000 మంది ఆయన రాగానే లేచి నిలబడి గౌరవం ఇచ్చారు. పదవిలో లేకపోయినా ప్రజలు ఇచ్చే ఆ గౌరవాన్ని చూశాక, రాజకీయాల్లోనే అంతటి గౌరవం దక్కుతుందని అర్థమైంది. అదే నన్ను రాజకీయాల వైపు నడిపించింది" అని లోకేశ్ తన రాజకీయ ప్రవేశం వెనుక ఉన్న స్ఫూర్తిని వివరించారు. ఈ సంభాషణ ముగింపులో ఆర్నాబ్ గోస్వామి, లోకేశ్‌ను దేశం గమనిస్తున్న యువ నాయకుడిగా ప్రశంసించారు.

# సాయికృష్ణ కేసులో పవన్ వ్యాఖ్యలపై అంబటి ఫైర్

ఒకవైపు ప్రభుత్వం బాధితులకు న్యాయం చేస్తామని చెబుతుంటే... మరోవైపు సాయికృష్ణను ఒక క్రిమినల్ అన్నట్టు పవన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జనసేన నేత సామినేని ఉదయభాను మాత్రం బాధితుడి ఇంటికి వెళ్లి పవన్ పంపిస్తేనే వచ్చామంటున్నారని, అసలు పవన్ ఏం చెప్పాలనుకుంటున్నారో ఆయనకే క్లారిటీ లేదన్నారు. ఈ కేసులో వాస్తవాలు బయటకు రావాలంటే 'సిట్' నాటకాలు ఆపి, సీబీఐ లేదా ఎన్ఐఏ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతల తాటతీస్తామంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై అంబటి తీవ్రంగా స్పందించారు. "రాజ్యాంగబద్ధమైన డిప్యూటీ సీఎం పదవిలో ఉండి మాట్లాడే భాషేనా ఇది? మీ ఎమ్మెల్యే పంతం నానాజీ భాష ఎలా ఉందో చూశారా? పవన్ గారూ.. మీరు ఏడు జన్మలెత్తినా మమ్మల్ని ఏమీ చేయలేరు. మీ ఉడత ఊపులకు, సొల్లు కబుర్లకు ఇక్కడెవరూ భయపడరు" అని స్పష్టం చేశారు. అలాగే 'నేను హోంమంత్రిగా లేకపోవడం మీ అదృష్టం' అని పవన్ అనడం ద్వారా ప్రస్తుతం ఉన్న హోంమంత్రి అనిత సరిగ్గా పని చేయడం లేదని ఆయనే ఒప్పుకున్నట్లయిందని... అందుకే పవన్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని తాను సీఎం చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నానని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, ముంబై దాడుల నిందితుడు కసబ్‌ను కూడా చట్టప్రకారమే శిక్షించారని అంబటి గుర్తు చేశారు. ఒకవైపు సాయికృష్ణ ఇంటికి జనసేన నేతలను పంపుతూనే.. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడైన సీఐ నాగరాజును అరెస్ట్ చేయవద్దని వెనక ఉండి ఆందోళనలు చేయించడం పవన్ దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసీమలో కాపు నేతల సమావేశంపై పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, గతంలో కులాల గురించి పవన్ మాట్లాడినట్లుగా ఈ రాష్ట్రంలో ఎవరూ మాట్లాడి ఉండరని దుయ్యబట్టారు.

# క్యాన్సర్‌పై జాతీయ మిషన్ అవసరం: వెంకయ్య

ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రశంసించారు. అయితే, మారుతున్న జీవనశైలి కారణంగా దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి ఒక 'రాచపుండు'లా విస్తరిస్తోందని, దీనిని ఎదుర్కోవడానికి ఒక జాతీయ మిషన్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఒక కర్తవ్యంగా చేపట్టాలని ఆయన సూచించారు. బసవతారకం ఆసుపత్రి రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న వెంకయ్యనాయుడు తన ప్రసంగంలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. స్వర్గీయ ఎన్టీఆర్ తన భార్య బసవతారకం గారి కోరిక, ప్రేరణతో ఈ ఆసుపత్రిని స్థాపించి గొప్ప ఆశయానికి పునాది వేశారని, వారి స్మృతికి నివాళులర్పించారు. ప్రస్తుతం ఆసుపత్రి చైర్మన్‌గా నందమూరి బాలకృష్ణ, ఆయన కుమార్తె బ్రహ్మణి నాయకత్వంలో ఆసుపత్రి మరింత ఉన్నతంగా సేవలందించడం అభినందనీయమని అన్నారు. ఈ సేవలను ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూడా విస్తరించి, మరింత మందికి అందుబాటులోకి తేవాలని ఆయన ఆకాంక్షించారు. జీవనశైలి మార్పులే ప్రధాన కారణం మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగానే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని వెంకయ్యనాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. "మన జీవితంలో, జీవన శైలిలో వస్తున్న మార్పుల కారణంగానే ఈ రాచపుండు విజృంభిస్తోంది. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. క్యాన్సర్ అనే పదం బదులు 'రాచపుండు' అనే స్వచ్ఛమైన తెలుగు పదాన్ని వాడటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమెరికాలో ఉంటూ కూడా అద్భుతమైన తెలుగు భాషా పరిజ్ఞానంతో మాట్లాడిన మంత్రి చంద్రశేఖర్ గారిని చూసి ఎంతో మురిసిపోయానని అన్నారు. వైద్యం ఒక పవిత్రమైన మిషన్ వైద్యం, విద్య అనేవి వ్యాపారాలుగా కాకుండా ఒక మిషనరీ స్ఫూర్తితో సాగాలని వెంకయ్యనాయుడు ఉద్ఘాటించారు. బసవతారకం ఆసుపత్రిలోని వైద్య బృందం డాక్టర్ ప్రభాకర్ రావు, డాక్టర్ సోమసుందర్ రావు, డాక్టర్ కృష్ణయ్య వంటి వారు రోగులకు ప్రేమపూర్వకంగా, అంకితభావంతో సేవలు అందిస్తున్నారని, అందుకే ఆ ఆసుపత్రి విజయవంతంగా నడుస్తోందని కొనియాడారు. తాను కూడా అప్పుడప్పుడు తెలిసిన రోగుల కోసం ఆసుపత్రికి వెళ్తుంటానని గుర్తు చేసుకున్నారు. ఉచితాలపై కీలక వ్యాఖ్యలు.. ప్రభుత్వాలకు సూచనలు ప్రభుత్వాలు విచక్షణారహితంగా ఉచితాలు పంచడం తగదని, అవి అరుచితాలుగా మారతాయని వెంకయ్యనాయుడు పునరుద్ఘాటించారు. "నేను ఎప్పుడూ చెబుతుంటాను, ఉచితాలు వద్దయ్యా అవి అరుచితాలు అయిపోతాయి. కానీ విద్య, వైద్యం ఈ రెండింటినీ ఉచితంగా ఇవ్వండి. సామాన్య ప్రజలు ఎంతో లాభపడతారు" అని ఆయన స్పష్టం చేశారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వాలు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అత్యాధునిక పరిజ్ఞానంతో వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని కోరారు.

## నీటి వాటాపై రాజీ లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి



నిర్వహించారు. ముఖ్యంగా రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్), తుంగభద్ర డ్యామ్ పరిధిలో తెలంగాణకు రావాల్సిన కృష్ణా నదీ జలాల వాటాపై ఈ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్డీఎస్ కింద తెలంగాణకు చట్టబద్ధంగా కేటాయించిన నీటి వాటా విషయంలో ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తుంగభద్ర జలాల వినియోగంలో ఎగువ రాష్ట్రాలు (కర్ణాటక, ఏపీ) తీసుకునే ఏకపక్ష నిర్ణయాల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ట్రైబ్యునళ్లు, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అంతర్రాష్ట్ర సమావేశాల వేదికగా తెలంగాణ హక్కులను చాలా బలంగా వినిపించాలని స్పష్టం చేశారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశిస్తూ.. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఈ అంతర్రాష్ట్ర జల వివాదాలపై చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

# మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం

పాత కేసుల ట్రేసింగ్:"రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయి. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ సంఘటనలకు కులం, మతం అనే రంగు పులుముతున్నారు. వాటిని వివాదాస్పద అంశాలుగా మార్చేస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను, అధికారులను బద్నాం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనల్ని కంట్రోల్ చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంత మంది నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పు దారి పడుతున్నారు. పాత కేసులను పరిష్కరిస్తున్నాం. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారు. శిక్షలు కూడా పడుతున్నాయి. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడు. వాహనాల నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలను పక్కాగా పాటించాలి. ప్రమాణాల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలి. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంఛ్ చేయాల్సి ఉంది. ఈలోగా క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్క్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ, నదీ జలాలను కాలుష్యం నుంచి కాపాడడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పవన్ పై వ్యాఖ్యలు... దువ్వాడ శ్రీనివాస్‌ను విచారిస్తున్న పోలీసులు

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కేసులో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శ్రీకాకుళం జిల్లా కొత్తూరు పోలీస్ స్టేషన్ కు హాజరయ్యారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దువ్వాడ శ్రీనివాస్ భారీ సంఖ్యలో తన అనుచరులను వెంటబెట్టుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే విచారణకు అంతమంది రావడంపై పోలీసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేదంటూ దువ్వాడ అనుచరులను పీఎస్ బయటే అడ్డుకున్నారు. తమను లోపలికి పంపించాలంటూ దువ్వాడ అనుచరులు పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి, తోపులాటకు దిగారు. అయినప్పటికీ పోలీసులు వెనక్కి తగ్గలేదు. దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు దివ్వెల మాధురి, వారి అడ్వొకేట్‌ను మాత్రమే పోలీస్ స్టేషన్ లోపలికి అనుమతించారు. మిగిలిన వారందరినీ బయటే నిలిపివేశారు. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్‌ను విచారిస్తున్నారు.

# డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం

హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తామన్నారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే... ఈ ఉదయం గణపురం మండలం చెల్పూరు శివారులో వాహనాలను తనిఖీలు చేస్తుండగా బొగ్గు లోడ్‌తో వెళుతున్న టిప్పర్ లారీ వెంకన్నపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

## నేను కేసీఆర్‌లా కాదు.. సినిమా చూపిస్తా: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం. నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా విడిచిపెట్టను" అని అన్నారు. కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

# శివసేనలో మరోసారి చీలిక

ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గంలో చేరారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి షిండే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ పరిణామంతో 2022 నాటి చీలిక తర్వాత ఉద్ధవ్ పార్టీలో సంక్షోభం మరింత ముదిరనట్లయింది. షిండే వర్గంలో చేరిన వారిలో ఓంప్రకాశ్ భూపాల్‌సిన్హ, నగేష్ బాపురావ్ పాటిల్ అష్టికర్, సంజయ్ హరిబావ్ జాదవ్, సంజయ్ ఉత్తమ్ రావ్ దేశ్‌ముఖ్, భావుసాహెబ్ రాజారామ్ వక్చౌరే, సంజయ్ దీనా పాటిల్ ఉన్నారు. వీరి చేరికతో లోక్‌సభలో యూబీటీ బలం 9 నుంచి 3కు పడిపోగా, షిండే వర్గం బలం 7 నుంచి 13కు పెరిగింది. మొత్తం 9 మంది ఎంపీల్లో ఆరుగురు (మూడింట రెండొంతుల మంది) పార్టీ మారడంతో, ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వీరు అనర్హత వేటు నుంచి తప్పించుకునే అవకాశం ఉంది. తాము పార్టీ మారడానికి గల కారణాలను అసమ్మతి ఎంపీలు వివరించారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. శివసేన (యూబీటీ)లోని సీనియర్ నేతల నుంచి తాము విమర్శలు ఎదుర్కొన్నామని నగేష్ అష్టికర్ వెల్లడించారు. తన కుటుంబానికి సంబంధించిన కోర్టు కేసు విషయంలో షిండే, ఫడ్నవీస్ ద్వారా కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చర్చలు జరిగాయని ఓంరాజే నింబాల్కర్ తెలిపారు. ఈ చేరికలపై ఏక్‌నాథ్ షిండే స్పందిస్తూ, "ఆపరేషన్ టైగర్ విజయవంతంగా పూర్తయింది" అని ప్రకటించారు. మరోవైపు, ఉద్ధవ్ థాకరే ఈ పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. ఎన్నికల తర్వాత తమ ఎంపీలు అమ్ముడుపోయారని ఆయన ఆరోపించారు. పార్టీ వీడిన ఎంపీల నియోజకవర్గాల నుంచే తన రాష్ట్రవ్యాప్త పర్యటనను ప్రారంభిస్తానని ఉద్ధవ్ ఈ సందర్భంగా ప్రకటించారు.

## మమతా బెనర్జీకి షాక్.. చైర్‌పర్సన్‌గా తొలగించిన రెబల్ వర్గం



తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో సంక్షోభం పతాక స్థాయికి చేరింది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీని చైర్‌పర్సన్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రతిపక్ష నేత, టీఎంసీ రెబల్ నాయకుడు రితబ్రత బెనర్జీ ప్రకటించారు. అసలైన టీఎంసీ తమదేనని ఆయన స్పష్టం చేశారు. కోల్‌కతాలోని న్యూటౌన్‌లో గల ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో సోమవారం ఈ వర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా సీనియర్ ఎమ్మెల్యే అరూప్ రాయ్‌ను కొత్త చైర్‌పర్సన్‌గా వాయిస్ ఓటు ద్వారా ఎన్నుకున్నారు. పార్టీ నిర్వహణ కోసం 30 మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని కూడా నియమించారు. ఒకప్పుడు మమతకు అత్యంత సన్నిహితుడైన ఫిర్హాద్ హకీమ్‌తో పాటు అరూప్ బిశ్వాస్, రతిన్ ఘోష్, సబినా యాస్మిన్‌లను వైస్ చైర్‌పర్సన్‌లుగా నియమించారు. రితబ్రత బెనర్జీ, జావేద్ ఖాన్, సందీపన్ సాహాలను ప్రధాన కార్యదర్శులుగా ప్రకటించారు. తమకు 60 మంది ఎమ్మెల్యేలు, 70 మంది మాజీ కౌన్సిలర్ల మద్దతు ఉందని వారు వెల్లడించారు. ఇదే క్రమంలో మమత మేనల్లుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీని కూడా ఈ వర్గం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

# జొన్నగిరిలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలన.

**పరిశీలించిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ.**



ఆదోని (పల్లె వెలుగు): ఈనెల 24వ తేదీన కర్నూలు జిల్లా జొన్నగిరిలో జియో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు పర్యటనకు విచ్చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ఏర్పాట్లను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్ (హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలం), వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై ఆమె సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జొన్నగిరి ప్రాంత అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తుందని, జియో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు.సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.

**● కర్నూలు డిఎస్పీ రాఘవేంద్ర. ● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 121 ఫిర్యాదులు.**





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయం లో కర్నూలు ఎస్పీ వారి ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ రాఘవేంద్ర సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాం తాల నుండి ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీ కరించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడి గి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కార్యక్రమా నికి ఈ రోజు మొత్తం 121 ఫిర్యా దులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్య లను త్వరితగతిన పరిష్కరిస్తా మని ఈ సంధర్భంగా కర్నూలు డిఎస్పీ రాఘవేంద్ర హామీ ఇచ్చా రు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ తో పాటు సీఐలు శివశం కర్, పార్థసారథి, రామకృష్ణ , ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు





నంద్యాల ప్రతినిధి. జూన్ 22 . (పల్లె వెలుగు ):నంద్యాలలోని నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో గత రెండు రోజులుగా నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయి.అండర్-11, అండర్-13, అండర్-15 మరియు అండర్-17 బాల, బాలికల విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంది గ్రూప్ అధినేత శ్రీకాంత్ రెడ్డి, సుజల, 3 టౌన్ సీఐ వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వంశీధర్, డా. జనార్ధన్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ, ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా సుమారు 300 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి కర్నూలు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శేషిరెడ్డి, సంజీవరెడ్డి, కోచ్ నాగార్జున రెడ్డి, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదోని నారాయణ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి.

**☛రకరకాల ఫీజుల పేర్లతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న యాజమాన్యం.**

**☛కార్పొరేట్ నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి.**

**☛అనంతరం నారాయణ పాఠశాల దగ్గర డి ఎస్ ఎఫ్ పీడీఎస్ఓ విద్యార్థి సంఘాల ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం**





ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు నారాయణ పాఠశాలలో రకరకాల ఫీజుల పేర్లతో విద్యార్థులను నిలువు దోపిడి చేస్తున్న నారాయణ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం అయినది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ పి డి ఎస్ ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ ఆదోనిలోని నారాయణ విద్యాసంస్థల్లో స్కూల్ ఫీజు, బుక్స్ ఫీజు, యూనిఫామ్ ఫీజు తదితర రకరకాల ఫీజుల పేర్లతో తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డి ఎస్ ఎఫ్, పిడిఎస్ఓ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యను వ్యాపారంగా మార్చి, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై అధిక ఫీజుల భారాన్ని మోపడం సరైంది కాదు. అడ్మిషన్ల సమయంలో చెప్పిన ఫీజులకు అదనంగా వివిధ రకాల పేర్లతో వసూలు చేయడం, పుస్తకాలు, యూనిఫామ్స్ తప్పనిసరిగా తమ వద్దనే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం వంటి చర్యలను వెంటనే నిలిపివేయాలి.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యతను గుర్తించి, ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.నారాయణ విద్యాసంస్థల్లో జరుగుతున్న అధిక ఫీజుల వసూళ్లపై విచారణ జరపాలి.బుక్స్, యూనిఫామ్ పేరుతో అదనపు వసూళ్లను నిలిపివేయాలి.తల్లి దండ్రులపై ఆర్థిక భారం తగ్గించేలా ఫీజు నియంత్రణ చర్యలు తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించే కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

# యూరియా, డిఏపి ఎరువుల యాప్ ను ప్రభుత్వం రద్దు చేయాలి.

**● పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలి. ● ప్రైవేట్ డీలర్లు యూరియా, డి ఏ పి కోసం వేరే ఎరువులు అంటగట్టరాదు ● ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**






ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో కలిసి రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవలనే యూరియా మరియు డిఏపి ఎరువుల పంపిణీ కోసం రైతు సేవ కేంద్రాలలో యాప్ ద్వారా ఎకరాకు రెండు బస్తాలు చొప్పున ఎరువులు అందిస్తామని పెట్టిన నిబంధన వెంటనే రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే రైతులకు సరిపడా యూరియా, డిఏపి ఎరువులు అందించాలన్నారు. అలాగే ప్రవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా మరియు డిఏపీ కోసం రైతులు వెళితే పనికిరాని ఇతర లింకులు అంటగట్టి రైతులను, ఇబ్బందులుకు గురిచేసి దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం కాంప్లెక్స్ ఎరువులు బస్తా పై 150 రూపాయలు నుండి 700 రూపాయల పెంచి రైతుల నడ్డి విరిచిందన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇచ్చే ఎరువులను కూడా సక్రమంగా అందించలేక పోతున్నారన్నారు. ఇప్పటికే పెట్టుబడి రైతులకు భారంగా మారింది. ప్రభుత్వం ఎరువులు ధరలను పెంచి మరింత భారం వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల కావస్తున్నా సబ్సిడీ వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు అందజేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ అందుబాటులో ఉండే విధంగా పాత పద్ధతిలోనే యూరియా మరియు డిఏపి కాంప్లెక్స్ ఎరువులను అందించాలని, కాంప్లెక్స్ చెరువులో ధరలు తగ్గించాలని సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఆదోని మండలం 1 అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, అయ్యప్ప, ఆదోని మండలం 2 అధ్యక్ష కార్యదర్శులు హనుమంత్ రెడ్డి భాష రైతు సంఘం మండల నాయకులు భీమాంజనేయులు, సుభాన్, భోజప్ప, లింగమయ్యా, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 128 ఫిర్యాదులు..

**● ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు. ● చట్ట పరిదిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా.. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం (22-06-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 128 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

# జిల్లా ఉత్తమ విధానాలపై ప్రత్యేక బుక్‌లెట్‌ను సిద్ధం చేయండి.

**● రెండేళ్ల అభివృద్ధి ప్రస్థానాన్ని ఒకే బుక్‌లెట్‌లో ఆవిష్కరించాలి. ● శాఖల సమన్వయంతో నాణ్యమైన సక్సెస్ స్టోరీలను రూపొందించాలి. ● జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గత రెండేళ్ల కాలంలో జిల్లాలో వివిధ శాఖలు అమలు చేసిన ఉత్తమ విధానాలు, వినూత్న కార్యక్రమాలు, ప్రజలకు అందించిన మెరుగైన సేవలను సమగ్రంగా ప్రతిబింబించేలా ఉత్తమ కథనాలతో ప్రత్యేక బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖ తమ పరిధిలో అమలు చేసిన ఉత్తమ విధానాలు, సక్సెస్ స్టోరీలను సంక్షిప్తంగా, ప్రభావవంతంగా రూపొందించాలని తెలిపారు. ఒక్కో అంశం ఒకటి లేదా రెండు పేజీలకు మించకుండా ఉండాలని, అందులో జిల్లా పరిస్థితి, ఎదురైన సమస్యలు, వాటి పరిష్కారానికి అనుసరించిన వ్యూహాలు, అమలు విధానం, సాధించిన ఫలితాలు స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. ప్రతి కథనానికి ఆకర్షణీయమైన శీర్షికతో పాటు నాణ్యమైన హెచ్‌డీ ఫోటోలను జతచేయాలని కలెక్టర్ తెలిపారు. బుక్‌లెట్ తయారీ బాధ్యతలను పీడీ డీఆర్‌డీఏ, పీడీ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయం, ఉద్యానవనం, సూక్ష్మ నీటిపారుదల, పశుసంవర్థక, మత్స్యశాఖలకు సంబంధించిన ఉత్తమ విధానాలను సమన్వయం చేయాలని, మహిళా నర్సరీలు, కొత్త పంటల ప్రవేశపెట్టడం వంటి విజయగాథలను పొందుపరచాలని సూచించారు. భూగర్భజల శాఖ చేపట్టిన డిఫంక్ట్ బోర్‌వెల్ రీఛార్జ్ కార్యక్రమంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉత్తమ విధానాలను సేకరించాలని, అలాగే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, హౌసింగ్ తదితర ఇంజినీరింగ్ శాఖలు తమ వినూత్న కార్యక్రమాల కథనాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్సైజ్, కమర్షియల్ టాక్సెస్, రిజిస్ట్రేషన్స్, మైనింగ్, లీగల్ మెట్రాలజీ వంటి ఆదాయ వనరుల శాఖల వివరాలను జిల్లా రిజిస్ట్రార్ సమన్వయం చేయాలని, పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, ఏపీఐఐసీకి సంబంధించిన వివరాలను కాలుష్య నియంత్రణ మండలి ద్వారా సేకరించాలని సూచించారు. మున్సిపాలిటీల్లో అమలవుతున్న స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ ఆధారిత ఉత్తమ విధానాలను మున్సిపల్ కమిషనర్లు సమన్వయం చేయాలని, పోలీసు శాఖ అమలు చేసిన వినూత్న కార్యక్రమాలను కూడా బుక్‌లెట్‌లో పొందుపరచాలని తెలిపారు. పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ, దేవాదాయ శాఖలకు సంబంధించిన విశిష్ట కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ తరఫున జిల్లా హెచ్‌ఆర్‌డీ, పీజీఆర్‌ఎస్, ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు సంబంధించిన మూడు ప్రధాన ఉత్తమ కథనాలను ప్రత్యేకంగా రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ బలోపేతం, సిఎస్ఆర్ నిధులతో స్టార్టప్‌ల కోసం అభివృద్ధి చేస్తున్న ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వంటి అంశాలను ఇందులో పొందుపరుస్తామని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో అమలైన ఉత్తమ విధానాలు రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచేలా నాణ్యమైన డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పోలియో రహిత సమాజ పరిరక్షణకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి.

➤ జూన్ 28 నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

➤ డయేరియా, డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

☛ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. దేశంలో పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలన సాధించినప్పటికీ, పొరుగు దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో వ్యాధి తిరిగి వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల స్వీకరణ అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం, డయేరియా నివారణ చర్యలు, వర్షాకాలంలో తలెత్తే అంటువ్యాధుల నియంత్రణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో వంద శాతం విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. దాదాపు మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం దేశం పోలియో రహితంగా ఉన్నప్పటికీ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, నైజీరియా వంటి దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున ప్రతి సంవత్సరం ప్రత్యేక రక్షణ చర్యగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 28వ తేదీ ఆదివారం మొదటి రోజు పోలియో బూత్‌ల ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నామని, అదే రోజున 90 నుంచి 95 శాతం మంది పిల్లలను కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. అనంతరం జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో జననం నుండి ఐదేళ్లలోపు వయస్సు కలిగిన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమం కోసం దాదాపు మూడు లక్షల వ్యాక్సిన్ డోసులను సిద్ధం చేసి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తున్నామని, వ్యాక్సిన్ నాణ్యత దెబ్బతినకుండా కోల్డ్ చైన్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కోసం మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్‌వైజర్లతో మండల, గ్రామ స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి తగిన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. విద్య, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, డ్వామా, డీఆర్డీఏ తదితర శాఖలను భాగస్వామ్యం చేసి వంద శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా 1320 పోలియో బూత్‌లు, 44 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 4 వేల మంది సిబ్బందికి శిక్షణ అందించామని, వలస కూలీలు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు, ఫ్యాక్టరీలు, పట్టణ మురికివాడలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పిల్లలు ఎవరూ మిస్ కాకుండా మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల పిల్లలకు కూడా పోలియో చుక్కలు అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల నోటీస్ బోర్డులు, గ్రామ సభలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పోలియో కార్యక్రమంలో నమోదయ్యే వివరాలను వెంటనే యాప్‌లో నమోదు చేస్తూ రియల్ టైమ్ డేటా అప్డేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పని చేయడమే కాకుండా రికార్డులను కూడా సకాలంలో నవీకరించడం ద్వారా ఖచ్చితమైన కవరేజ్ శాతం తెలుసుకోవచ్చని, మిగిలిన పిల్లలను ప్రత్యేక మాప్-అప్ రౌండ్ల ద్వారా కవర్ చేయవచ్చని తెలిపారు.

### డయేరియా, డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డయేరియా నియంత్రణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని కలెక్టర్ సూచించారు. ఐదేళ్లలోపు పిల్లల్లో డైరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, ఓఆర్ఎస్ కార్నర్ల ఏర్పాటు, ఇంటి వద్దే ఓఆర్ఎస్ ద్రావణం తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డీహైడ్రేషన్ లక్షణాలు కనిపించిన వెంటనే పిల్లలకు ఓఆర్ఎస్ అందించి అవసరమైతే ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు, డ్రైనేజీ సమస్యలను వెంటనే గుర్తించి సరిచేయాలని, కలుషిత నీటి వల్ల వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బహిరంగ మలవిసర్జన నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల కారణంగా దోమల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అవసరమైన చోట ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ చేపట్టి దోమల పెరుగుదలను అరికట్టాలని ఆదేశించారు.

*అదేవిధంగా కలుషితమైన లేదా నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వినియోగం వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. జిల్లాలో పోలియో, డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.*

అదేవిధంగా కలుషితమైన లేదా నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వినియోగం వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. జిల్లాలో పోలియో, డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. అనంతరం పోలియో నివారణ గోడపత్రికను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ సంబంధిత వైద్య అధికారులు ఆవిష్కరించారు.

## ఓ మనిషి... నీ అలవాట్లే ఉన్నత శిఖరాలకు బాట

పల్లె వెలుగు: ఓ మనిషి! నీ అలవాట్లే నిన్ను ఉన్నత స్థానంలో నిలుపుతాయి. వేకువనే మేల్కొనడం, మెరుగైన జీవనశైలిని అలవర్చుకోవడం, సునిశిత



పరిశీలనతో దైనందిన పనులపై దృష్టి పెట్టడం, ప్రణాళికాబద్ధంగా పనులు చేయడం, నిర్ణీత కాలంలో నిర్దేశిత కార్యాలను పూర్తి చేసే క్రమశిక్షణ ఉన్నత జీవితానికి మొదటి మెట్టు కావాలి. నీవు ఎంచుకున్న రంగంలో పట్టుదలనే పెట్టుబడిగా చేసుకుని, క్రమం తప్పని సాధన కొనసాగిస్తే అది నీ నైపుణ్యానికి ఆలంబన అవుతుంది. నీలో ఉత్పాదక శక్తి, సామర్థ్యాలు పెరిగి ప్రగతి, పురోగతి సాధ్యమై విజయం నీకు దాసోహమంటుంది. నీ గమ్యం వైపు సాగే ప్రతి అడుగు రేపటి అభివృద్ధికి పునాది కావాలి. ఈ రోజు నీవు చేసే చిన్న పని రేపు నిన్ను విజేతగా నిలబెట్టే పెద్ద గెలుపుగా మారాలి. మంచి మాటలు, మంచి అలవాట్లు, కర్తవ్యనిష్ఠ, సంకల్పబలం మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయి. సోమరితనాన్ని వీడి శ్రమిస్తే నీ నీడ కూడా నిన్ను మెచ్చుకుంటుంది. లక్ష్యసాధన సామర్థ్యాలు, వ్యక్తిత్వం, మర్యాద మనిషి జీవిత దిశను నిర్దేశిస్తాయి. "వృక్షో రక్షతి రక్షితః"లిలి అన్నట్లే కర్తవ్యనిష్ఠ, కార్యదక్షత నిన్ను కాపాడుతాయి. నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, నిలకడైన అలవాట్లు నీ భవితవ్యాన్ని మార్చే దివ్యౌషధాలు. క్రమశిక్షణే నీ ఊపిరైతే కాలం కూడా నీకు దాసోహమంటుంది. నిండు కుండ తొణకదన్నట్లుగా, స్థిరమైన అలవాట్లు నిన్ను సమాజంలో శక్తిగా నిలబెడతాయి. లిలి"శ్రమయే విజయతే"లిలి అనే సూత్రాన్ని జీవనశైలిగా మార్చుకుంటే కష్టాల పర్వతం కూడా కరిగిపోతుంది. కాలం విలువ తెలిసినవాడు జీవితంలో ఎన్నటికీ ఓడిపోడు. చదువు ఒక నిరంతర యజ్ఞం. అది విజ్ఞానం, వివేకం, విచక్షణ, విశ్లేషణ సామర్థ్యాలను పెంచుతుంది. పుస్తకం తెరిస్తే జ్ఞానం వస్తుంది. ప్రశ్నించే తత్వం ప్రగతికి దారి చూపుతుంది. విద్యను మించిన ధనం లేదు; దానిని దొంగిలించే శత్రువు లేడు. క్రమం తప్పని సాధన ఉంటే లక్ష్యం నీ వశమవుతుంది. ఆలస్యం అనే జబ్బును వదిలేస్తే గమ్యం నిన్ను వెతుక్కుంటూ వస్తుంది. సమయపాలనను నమ్మితే ఈ జగత్తే నీకు దాసోహమంటుంది. చెడును విడిచి మంచిని పెంచితే సమాజం నీకు నీరాజనం పడుతుంది. అలవాట్లే నీ వ్యక్తిత్వానికి పునాది. అవే నీ జీవితానికి మార్గదర్శకాలు. పరిస్థితులు ఎలా ఉన్నా మంచి అలవాట్లను మార్చవద్దు. కష్టాలు ఎన్ని వచ్చినా నీ ఆశయాన్ని విడువవద్దు. ఆశయ సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులే చరిత్ర నిర్మాతలయ్యారు. నీ అలవాట్లే నీ వ్యక్తిత్వానికి ఆభరణాలు. అవే నీ బలం. అవే నిన్ను ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి. మెరుగైన అలవాట్లతో మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు కృషి చేయాలి. నేదునూరి కనకయ్య అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్, రచయిత.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. ఈ నెల 24వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పత్తికొండ నియోజకవర్గంలోని జొన్న గిరిలో ఉన్న జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్లాంట్‌ను సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.సిరి, మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం అక్కడ చేస్తున్న ఏర్పాట్లను పరి శీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా జరిగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వేదిక, రాకపోకల మార్గాలు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, తాగు నీరు, వైద్య సదుపాయాలు తదితర అంశాలను పరిశీ లించారు. అధి కారులందరూ పరస్పర సమన్వ యంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా పకడ్బందీ చర్య లు చేపట్టాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

## బండి ఆత్మకూరులో మీ ఇంటికి మీ డాక్టర్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 22: బండి





ఆత్మకూరు లో సోమవారం మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ రెడ్ క్రాస్ చైర్మన్ హోదాలో, జిల్లాలో ఈ కార్యక్రమం కొనసాగుతూ ఉంది. ఈ సందర్భంగా వైద్య బృందం డాక్టర్ కమలాకర్, ఫార్మసిస్ట్ పావని నర్సు సుజిత, సుధాకర్ లతోపాటు, సచివాలయం 1 ఏఎన్ఎం పుష్పలత యాదవ్, ఆశా వర్కర్లు అరుణ, లక్ష్మీదేవి పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి కమలాకర్ మాట్లాడుతూ ఎవరైతే వైద్యం అందక మంచానికే పరిమితమై మందులు తెచ్చుకోలేని ప రి స్థి తు ల లో ఉన్నవారికి వైద్యం చేయడం ఈ ప్రాజెక్టు యొక్క ఉద్దేశం అని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీ గా ఉన్నవారికి వైద్య సేవలు అందని పక్షంలో వారి వద్దకు వెళ్లి సాధారణ చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తం ఎంత శాతం లో ఉంది, గర్భిణీ స్త్రీలకు కానుపు సమయాల్లో ఇబ్బందులు తలెత్తినప్పుడు, అటువంటి వారిని గుర్తించి వారు ఇంట్లోనే కానుపు కాకుండా, ఆస్పత్రులలో కాన్పు అయ్యేలా వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. క్షయ, కుష్టు వ్యాధికి గురైన వ్యక్తులు చికిత్స తీసుకుంటూ మధ్యలో చికిత్స మానుకున్న వ్యక్తులను గుర్తించి, అటువంటి వారిని తిరిగి చికిత్స పొందేలా వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. 0-6 వయసు కలిగిన పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి ఏ మేరకు ఉందో అన్న విషయాన్ని గుర్తించి, వారికి కూడా చికిత్స చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా రక్త పోటు, షుగర్ వ్యాధులకు గురైన వారిని గుర్తించి, వారికి కూడా మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమంలో చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో ఆర్థిక స్తోమత లేని వారు, వయసు పైబడిన వారు, ఆసుపత్రికి వెళ్లలేని వారందరినీ గుర్తించి వారికి కూడా ఈ కార్యక్రమం ద్వారా చికిత్స చేయడం జరుగుతుందని వైద్యాధికారి కమలాకర్ పేర్కొన్నారు. బండి ఆత్మకూరులో నిర్వహించిన మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమంలో ప్రజలు కార్యక్రమాన్ని చక్కగా వినియోగించుకున్నారని, అందరినీ పరీక్షించి ఉచితంగా మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని వైద్యాధికారి కమలాకర్ వివరించారు.

## వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గా శ్యామ్ రాజ్ నాయక్



మహానంది, పల్లె వెలుగు మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గా డాక్టర్ సీహెచ్ శ్యామ్ రాజ్ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శ్యామ్ రాజ్ నాయక్ గుంటూరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, లామ్ ఫారంలోని ఫిజియాలజీ విభాగంలో ప్రధాన శాస్త్ర వేత్తగా పనిచేస్తూ పదోన్నతి పై మహానంది వ్యవసాయ కళాశాలకు వచ్చారు. ఎన్జీరంగా కళాశాలలో కళాశాలలో 2006 వరకు సహాయ ఆచార్యులుగా బాధ్యతలు నిర్వహించి,రాజేంద్రనగర్లోని వ్యవసాయ కళాశాలకు బదిలి పై వెళ్ళారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వివిధ హోదాలలో పని చేశారు. రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల కు అధిపతిగా సేవలందించారు.

# అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి

**● కర్నూలు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**

**● పిజిఆర్‌యస్‌కు 17 ఫిర్యాదుల వెల్లువ**




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని కర్నూలు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 17 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ జునైద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పహారాలో గోపవరం భైరవాణి చెరువు

**- చేపల వేటలో ఆదాయం కోసం వర్గ పోరు**



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గోపవరం గ్రామంలోని భైరవాణి చెరువులో చేపల వివాదం రాసుకుంది. దాదాపు 150 విస్తీర్ణత కలిగిన చెరువులో అధికార పార్టీకి చెందిన నాయకుల మధ్య చేపల వివాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన



ఓ నాయకుడు సుమారు ఆరు నెలల క్రితం రెండు లక్షల చేపలను చెరువులో వదులుకున్నట్లు సమాచారం. చేపల విక్రయాల హక్కును దక్కించుకోవడంపై అధికార పార్టీ నేతల్లోనే మనస్పర్థలు మొదలైన తీరు చర్చనీయాంశంగా మారింది. మత్స్యశాఖ అధికారులకు రూ. 37వేలు చెల్లించి చేపలను



విక్రయిస్తున్న వైనంపై మరో వర్గం ప్రశ్నించడంతో పాటు పంపకాల వాటాల్లో విభేదాలు మొదలయ్యాయి. దీంతో గ్రామంలోని రెండు వర్గాల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల చెరువులోని నీటిని బయటికి మళ్ళించి చేపలు పడుతుండటంతో ఇంకో వర్గం నాయకులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ విషయంపై ఎమ్మెల్యే మందలించి చేపల వేటను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ చేపల వివాదం పై చెరువులోకి వెళ్లి ఎవరు చేపలు పట్టకుండా పోలీసులు పహార కాస్తున్నారు. గ్రామపంచాయతీ, పెద్దల సంబంధం లేకుండా చేపలు పట్టి క్రయవిక్రయాలు చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదన్నారు. ఇంతకాలం రహస్యంగా సాగిన వ్యవహారం ఆదాయ పంపకాల దగ్గర వివాదం మొదలైనట్లు పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. చెరువు వ్యవహారంపై అధికారులు స్పందించి వాస్తవాలు బయటపెట్టాలని కోరుతున్నారు.

# పాణ్యం పేదలకు కొండంత అండ 'సీఎం రిలీఫ్ ఫండ్' : ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి, వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) కొండంత అండగా నిలుస్తోందని పాణ్యం శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 36,72,833/- (ముప్పై ఆరు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయల) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె నియోజకవర్గ కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ




చేశారు. **ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ...** "వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నిరుపేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. నియోజకవర్గంలో లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తాం." ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పటిష్టంగా పూర్తి చేయాలి.

**● యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నాణ్యతా ప్రమాణాలతో పటిష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎస్ఐఆర్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, అర్హత లేని పేర్లు తొలగించేలా బూత్ స్థాయిలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) ఎలాంటి ఇతర విధులు




కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బీఎల్ఓలకు అత్యవసర పరిస్థితుల్లో సెలవుల మంజూరుకు సంబంధించి స్పష్టమైన విధానాన్ని పాటించాలని సూచించారు. ఒక రోజు సెలవు అవసరమైతే ఎంపీడీవో, రెండు రోజుల సెలవులకు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్ఓ), మూడు రోజులకుపైగా సెలవులు అవసరమైతే ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) అనుమతి తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బీఎల్ఓలుగా పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీ అయినా, పదవీ విరమణ చేసినా లేదా ఇతర కారణాల వల్ల విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడినా, వారిని వెంటనే రిలీవ్ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

**యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతం చేయాలి**

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఈ నెల 18వ తేదీన ప్రచురించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జూన్ 19వ తేదీ నుంచి ప్రజల అభ్యంతరాలు, సూచనలు, సవరణల కోసం ఓపెన్ ఫోరమ్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా కుల వివరాలకు సంబంధించిన సవరణలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను జూన్ 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ వివరాలు, సామాజిక వర్గ సమాచారం, ఇతర అంశాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు ముందుకు రావాలని కోరారు. సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయడంతో పాటు, అందిన ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

# బండి ఆత్మకూరు ఎత్తిపోతల పథకం నిర్వహణకు గ్రహణం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 22: బండి ఆత్మకూరులోని ఎత్తిపోతల పథకానికి సంబంధించి న నిర్వహణకు గ్రహణం పట్టింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ఆరంభ దశలో ఉండటంతో రైతులు ఎత్తిపోతల పథకం కింద డ్రై సోయింగ్ విధానంలో వరి పంటలను సాగు చేయాలని సంసిద్ధులుగా ఉన్నప్పటికీ, పథకం నిర్వహణ మాత్రం ముందుకు సాగడం లేదు. ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు తమకు సంబంధించిన వ్యక్తులను నియమించుకొని ఎత్తిపోతల పథకాన్ని నిర్వహించడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంది. 2019లో వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బండి ఆత్మకూరు కు చెందిన మాజీ సర్పంచ్, ప్రస్తుత వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగానికి సంబంధించిన జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ ఎత్తిపోతల పథకాన్ని నిర్వహిస్తూ వచ్చారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి, సుజాతమ్మను ఎత్తిపోతల పథకం నిర్వహణ నుంచి తొలగించే ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రయత్నంలో రెండేళ్ల కాలం గడిచిపోయింది. కొద్ది నెలల క్రితమే పథకం నిర్వహణ నుంచి సుజాతమ్మను తొలగించి అందుకు సంబంధించిన తాళాలను ఎత్తిపోతల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఎత్తిపోతల పథకానికి సంబంధించి నిర్వహణను అప్పగించే ప్రయత్నాలు చేసి, తాళాలు అప్పగించారు. నిబంధనల ప్రకారం అయితే ఎత్తిపోతల పథకాన్ని నిర్వహించాలంటే, పథకం పరిధిలో నిర్వహించే వ్యక్తులు ఆయకట్టు పరిధిలో ఉండాలి. ఐదు మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో అన్ని కులాల వారికి ప్రాధాన్యం కల్పించాలన్న నిబంధనలు ఉన్నాయి. కొత్తగా పథకం నిర్వహణకు ఎంపిక చేసిన ముగ్గురు వ్యక్తులకు ఈ పథకం పరిధిలో ఎలాంటి ఆయకట్టు లేదు. దీనితో పథకం ఎలా నిర్వహించాలని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఆయకట్టు పరిధిలో ఉన్న కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులను ఎత్తిపోతల పథకం అధికారులు సంప్రదించినప్పటికీ, పథకాన్ని తాము



నిర్వహించలేమని చేతులెత్తేశారు. అదీ కాక ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ ను, అందులో ఉన్న ఆయిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లారు. ఈ విషయంపై ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో కలిసి ఎత్తిపోతల పథకం వద్దకు వచ్చి ట్రాన్స్ఫార్మర్ వద్ద చోరీకి గురైన ప్రదేశాన్ని పరిశీలించారు. అప్పట్లో పంట చేతికొచ్చే సమయంలో ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ అపహరణకు గురి కావడంతో రైతులు ఆందోళన చెందారు. పంట చేతికొచ్చే సమయంలో ట్రాన్స్ఫార్మర్ పని చేయకపోవడంతో అన్నదాతలు కలవరపాటుకు గురయ్యారు. దీంతో ఇతర ప్రాంతాల నుండి ట్రాన్స్ఫార్మర్ తెచ్చి రైతులకు పంట పొలాలను కాపాడే పరిస్థితులను కల్పించారు. తర్వాత ట్రాన్స్ఫార్మర్ను అధికారులు తీసుకుని వెళ్లారు. రెండు రోజుల క్రితం ఎత్తిపోతల పథకానికి సంబంధించిన అధికారులు రైతులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. అయితే కమిటీగా ఏర్పడేందుకు ఆయకట్టు రైతులు ఎవరూ ముందుకు రాలేదు. దీనికి ఓ ప్రధాన కారణం కూడా ఉంది. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలంటే ట్రాన్స్ఫార్మర్ మోటారు ఖర్చులకు మూడు లక్షల రూపాయల దాకా ఖర్చు చేయాల్సి ఉంది. దీని దృష్టిలో పెట్టుకొని పథకం



నిర్వహణకు రైతులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఎత్తిపోతల అధికారులు దిక్కుతోచని పరిస్థితులలో ఉండిపోయారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకం ఎవరు నిర్వహించాలన్నది ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం అధికారుల పరిస్థితి మాత్రం ఎంకి పెళ్లి సుబ్బి చావుకి వచ్చినట్లుగా ఉండటం కొసమెరుపు.

# పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలి

**☛కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలోని ప్రధాన రహదారుల్లో పారిశుద్ధ్య పనులను మరింత ముమ్మరం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం ఆయన 5వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్‌ను తనిఖీ చేసి, సిబ్బంది హాజరు మరియు పనితీరును పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ అతిథి గృహం పరిసరాలు, రాజ్ విహార్, బుధవారపేట, మద్దూర్ నగర్, చెక్‌పోస్ట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు. డివైడర్లు, ప్రధాన రహదారుల ఇరువైపులా ప్రత్యేకంగా శుభ్రత చర్యలు చేపట్టి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.



అనంతరం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా బయట వరండాలో కూడా భోజనాలు చేసే విధంగా అదనపు టేబుళ్లను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, జిలానీ, హుస్సేన్, లోకేష్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా సత్వరమే పరిష్కరించాలి.

**-పీజీఆర్ఎస్‌లో 349 ప్రజా దరఖాస్తుల స్వీకరణ. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలకు పరిష్కారం అందించాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించినప్పటికీ తిరిగి రీఓపెన్ అయిన 96 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖలు నాణ్యమైన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా పరిష్కార వేదికకు సంబంధించిన నాలుగు అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి తగిన ఎండార్స్‌మెంట్‌తో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.







### రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా 177 అర్జీల స్వీకరణ

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు మరింత చేరువగా సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశాన్ని ఈ క్లినిక్‌లు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 177 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 2, అడంగల్ సవరణలకు సంబంధించినవి 15, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఏ భూములకు సంబంధించినవి 11, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 33, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 67, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 41, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 8 దరఖాస్తులు ఉన్నట్లు వివరించారు.

### పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని ముఖ్య అర్జీలు

1)డోన్ మండలం: తెలుగు రాజమ్మ అనే మహిళ తనకు వారసత్వంగా వచ్చిన సర్వే నంబర్ 460లోని నాలుగు ఎకరాల భూమిని తామే సాగు చేసుకుంటున్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో ఇతరుల పేర్లు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2)బండి ఆత్మకూరు మండలం: పెద్ద దేవలాపురం గ్రామ ఎస్సీ కాలనీలోని 80 సెంట్ల భూమిలో 30 సెంట్ల భూమిని కొందరు ఆక్రమించి సాగు చేస్తున్నారని, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసి న్యాయం చేయాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు. 3)సిరివెళ్ల మండలం: గోవిందపల్లె గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్ 378లో తనకు 2.14 ఎకరాల భూమి ఉండగా, ఆన్‌లైన్ రికార్డుల్లో 2.06 ఎకరాలు మాత్రమే నమోదయ్యాయని, మిగిలిన భూమిని కూడా రికార్డుల్లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తూ కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# డీఎస్సీ 2025 మెరిట్ లిస్టు, క్యాటగిరి వైజ్ కట్ ఆఫ్

# మార్కులను వెంటనే బయటపెట్టాలి

- కర్నూలు కలెక్టరేట్ ఎదుట బీఎస్పీ భారీ ధర్నా
- డీఆర్‌ఓకు వినతిపత్రం సమర్పణ




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో డీఎస్సీ 2025 మెరిట్ లిస్టును, క్యాటగిరి వైజ్ కటాఫ్ మార్కులను వెంటనే బహిరంగపరచాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బీఎస్పీ కర్నూలు అసెంబ్లీ అధ్యక్షులు మధుకర్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి (ఇ=వా)కి వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 13 డీఎస్సీలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిక్కచ్చిగా నిర్వహించి, మెరిట్ లిస్టులను బయటపెట్టారని గుర్తుచేశారు. కానీ, డీఎస్సీ 2025 మెరిట్ లిస్టును ఇప్పటివరకు ఎందుకు దాచాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

ఇ.డబ్ల్యు.ఎస్ (జుఔా) పేరుతో బహుజనులకు అన్యాయం: ఆర్థికంగా వెనుకబడిన ఓసీ కులాలకు కల్పిస్తున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అరుణ్ కుమార్ ఆరోపించారు. ఓసీల జనాభాపై గానీ, వారి ఆర్థిక వెనుకబాటుతనంపై గానీ ఎలాంటి స్పష్టమైన లెక్కలు లేకుండానే ఈ రిజర్వేషన్ అమలు చేస్తున్నారన్నారు. దీనివల్ల డీఎస్సీ 2025లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థుల కంటే తక్కువ మార్కులు వచ్చిన ఓసీ అభ్యర్థులకు ఉద్యోగాలు దక్కాయని, ఈ నిజం బయటపడితే బహుజనుల్లో తిరుగుబాటు వస్తుందనే భయంతోనే ప్రభుత్వం మెరిట్ లిస్టును దాస్తోందని విమర్శించారు. తమిళనాడు తరహాలోనే ఏపీలోనూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**జగన్, చంద్రబాబు ఇద్దరూ ఒక్కటే:**

రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ విధానాన్ని మొదట తెచ్చింది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, ఇప్పుడు చంద్రబాబు కూడా అదే బాటలో నడుస్తూ బహుజన అభ్యర్థుల పొట్ట కొడుతున్నారని మండిపడ్డారు. డీఎస్సీ 2025 నియామకాలు గతేడాది అక్టోబర్‌లోనే ముగిసినా, జగన్ మోహన్ రెడ్డి తొమ్మిది నెలల పాటు మౌనంగా ఉండి ఇప్పుడు సీబీఐ విచారణ కోరడం వెనుక రాజకీయ లబ్ధి తప్ప నిరుద్యోగులపై ప్రేమ లేదన్నారు. ఓసీ అభ్యర్థులు విధుల్లో చేరి, స్థిరపడిన తర్వాతే జగన్ నోరు విప్పారని "అత్త సచ్చిన ఆరు నెలలకు అల్లుడు నిట్రాయి పట్టుకొని ఏడ్చినట్లు" వైసిపి తీరు ఉందన్నారు.

**సీబీఐ విచారణ జరపాలి:**

డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని బీఎస్పీ డిమాండ్ చేసింది. తక్కువ మార్కులు వచ్చి, అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారి నియామకాలను రద్దు చేసి, ఎక్కువ మార్కులు



సాధించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరింది. హారిజాంటల్ రిజర్వేషన్ల పేరుతో విద్యాశాఖ అభ్యర్థులను క్రిమినల్ కేసులతో బెదిరించడం సరికాదన్నారు. రాష్ట్రంలో కేవలం ఉపాధ్యాయ ఉద్యోగాలే కాకుండా అన్ని రంగాల్లోనూ బహుజనులకు అన్యాయం జరుగుతోందని, వైసిపి, టిడిపిలకు బుద్ధి చెప్పి బీఎస్పీని ఆదరిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జి వనమన్న, జిల్లా అధ్యక్షులు సామేలు, ఉపాధ్యక్షులు బోయ రవికుమార్, కార్యదర్శి సుంకన్న, ఎమ్మిగనూరు అధ్యక్షులు బంగారప్ప, బిఎస్ఎఫ్ కన్వీనర్ హనుమన్న, కోశాధికారులు సలీం భాష, సాల్మన్, నాయకులు కర్ణ, మధు, రఫిక్, విజయ్, పరమేష్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో గాలివాన బీభత్సం

- నంద్యాల-గిద్దలూరు రహదారిపై నేల కూలిన వృక్షం.
- స్తంభించిన రాకపోకలు.ప్రయాణికుల ఇబ్బందులు..
- పొంగిపొర్లిన డ్రైనేజీ కాలువలు..ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు..
- వర్షంతో మూడు గంటల పాటు విద్యుత్ అంతరాయం.

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గాజులపల్లె, తిమ్మాపురం, మహానంది, గోపవరం గ్రామాల్లో వర్షం దంచి కొట్టింది. సోమవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం బీభత్సం సృష్టించింది.లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలవృతమై జనజీవనం అస్తవ్యస్తమైంది. గాజులపల్లె గ్రామంలో ఏకధాటిగా ఉరుములు, మెరుపులు వస్తుండంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గాజులపల్లెలోని మెట్ట, ఎస్సీ, ఓసి కాలనీలలో డ్రైనేజీ మురుగునీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో పొంగిపొర్లి ఇళ్లల్లోకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పలు కాలనీలు చిత్తడిగా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.ఈ వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని బోయలకుంట్ల మెట్ట సమీపాన నంద్యాల-గిద్దలూరు రహదారిపై రహదారిపై భారీ వృక్షం అడ్డంగా కూలింది. అదే సమయంలో విద్యుత్ స్తంభంపై కూలడంతో తీగలు తెగిపడ్డాయి. దీంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఆరు కిలోమీటర్ల వరకు వాహనలు ఎక్కడికక్కడే స్తంభించాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహానంది రోడ్డు విభాగం సిబ్బంది, విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని జెసిబి సాయంతో వృక్షాన్ని పక్కకు తొలగించి మార్గాన్ని సుగమం చేశారు. దీంతో వాహనాల రాకపోకలు యధావిధిగా





సాగడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# అభివృద్ధి పేరిట వినాశనం.. అడవుల నరికివేతతోనే

## వర్షాభావ పరిస్థితులు ఇస్కఫ్.

ఇస్కుప్ 85వ వార్షికోత్సవం.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా అడవులను నరికివేస్తూ పర్యావరణ వినాశనానికి ఒడిగడుతున్నాయని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) నంద్యాల జిల్లా సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అడవుల అంతర్ధానం వల్లే రుతుపవనాల గమనం తప్పి, తీవ్ర వర్షాభావ పరిస్థితులు తలెత్తుతున్నాయని మండిపడింది. నంద్యాల పట్టణంలోని లీడర్స్ మోడల్ స్కూల్‌లో సోమవారం ఇస్కఫ్ 85వ వార్షికోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి కోశాధికారి మురళీధర్ అధ్యక్షత వహించగా, జిల్లా గౌరవాధ్యక్షులు అబులైస్, అధ్యక్షులు షణ్ముఖ రావు, ప్రధాన కార్యదర్శి రియాజ్ లు ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రకృతిని కాపాడాల్సిన ప్రభుత్వాలే ప్రాజెక్టుల పేరుతో అడవులను ధ్వంసం చేయడం వల్ల సకాలంలో వర్షాలు పడక రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఇరాన్ – అమెరికా దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభానికి దారితీస్తోందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు పూర్తిగా అస్తవ్యస్తంగా తయారయ్యాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు మానేసి, అడవుల రక్షణకు కఠినమైన చట్టాలు అమలు చేయాలని ఇస్కఫ్ డిమాండ్ చేసింది. రాబోయే తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి మురళీధర్, కార్యవర్గ సభ్యులు రాజేశ్వరయ్య, లక్ష్మణ్, ఇస్కఫ్ నాయకులు సామెల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తున్న కుమారుడు నారాయణరెడ్డి

పల్లె వెలుగు ప్రతినిధి (గూడూరు, జూన్ 22, సోమవారం) : ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టడం మించిన పుణ్యం లేదని పెద్దలు చెబుతుంటారు. సరిగా ఇదే సూత్రాన్ని పాటిస్తూ, తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవాలయంలో గత 37 ఏళ్ళ నుండి అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. ఈ సేవ యజ్ఞానికి సుమారు 37 ఏళ్ళ క్రితం బీవీ రాఘవరెడ్డి అనే వ్యక్తి శ్రీకారం చుట్టారు. ప్రారంభంలో కేవలం 6 మందికి అన్నదానం చేయడం ప్రారంభించిన అయన తన శక్తి మేరకు ప్రతీ వారం దీనిని నిర్వహించారు. కాలక్రమేణా రాఘవ రెడ్డి మరణించడంతో ఆ బాధ్యతను అయన కుమారుడు నారాయణరెడ్డి తన బుజాలపై వేసుకున్నారు. ప్రస్తుతం ప్రతీ సోమవారం సుమారు 250 మందికి పైగా ఇక్కడ అన్నదానం చేస్తున్నారు. దాత నారాయణరెడ్డి తన తండ్రి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని దశాబ్దాలుగా ఎక్కడ ఆటంకం కలగకుండా నిర్వాహస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ పుణ్య కార్యక్రమంలో వినోద్, మోక్షన్, శివ తదితరులు సేవ దృక్పథంతో సహకరిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.

## వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జున్నూరి బాబీకి ఘనంగా సన్మానించిన సూర్యనారాయణ రాజు



తాళ్ళరేవు, జూన్ 22 (పల్లె వెలుగు దినపత్రిక) వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన జున్నూరి బాబీని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెట్ల సూర్యనారాయణ రాజు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం డి రావులపాలెం గ్రామంలోని బాబీ స్వగృహంలో ఈ కార్యక్రమం జరిగింది. పెట్ల సూర్యనారాయణ రాజుతో పాటు వైఎస్సార్సీపీ ఎస్ఈసీ సభ్యురాలు కాశి మునికుమారి, సీనియర్ నాయకురాలు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెట్ల శాంతకుమారిలు బాబీని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా తనను రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు పెట్ల సూర్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తానని, పార్టీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని సూర్యనారాయణ రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు

## పేదలకు ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సదస్సు



కాకినాడ, జూన్ 22 పల్లె వెలుగు కాకినాడ గ్రామీణ మండలం తూరంగి పంచాయతీ పరిధిలోని పగడాలపేట గ్రామంలో సోమవారం బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో గ్రామ సమాఖ్య సభ్యులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలు, ప్రాధాన్యతపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఝూన్సీ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పేదలకు ఉచిత న్యాయ సాయం అందించే రాజ్యాంగబద్ధమైన సంస్థ అని స్పష్టం చేశారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, పిల్లలకు ఈ సంస్థ అండగా ఉంటుందని, కోర్టు ఖర్చులు, లాయర్ ఫీజులు చెల్లించలేని వారికి ప్రభుత్వ పరంగా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి, అయ్యే ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించేందుకు సంస్థ కృషి చేస్తోందని ఆమె తెలిపారు. సామాజిక కార్యకర్త ఆర్ లోవరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాలు అందుబాటులో ఉంటాయని, అర్హులైన పేదలు వీటిని సంప్రదించి సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య సభ్యులు, బీమాబాయి మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు. న్యాయ సేవలు సామాన్యులకు చేరువ కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు

## పెండింగ్ వృద్ధాప్య పింఛన్లను వెంటనే విడుదల చేయాలి



యానాం, జూన్ 22 (పల్లె వెలుగు దినపత్రిక) యానం నియోజకవర్గంలో ఫిషరీస్ శాఖ ద్వారా మంజూరయ్యే వృద్ధాప్య పింఛన్లు గత మూడు నెలలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమకాకపోవడంపై పుదుచ్చేరి పార్లమెంటరీ స్వతంత్ర అభ్యర్థి అరదాడి పోసియ్య ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగో నెలలోకి ప్రవేశించినా పింఛన్లు అందకపోవడంతో వృద్ధులు మందులు, కనీస భోజన సౌకర్యాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. తమ సమస్యను పరిష్కరించాలని బాధితులు తన దృష్టికి తీసుకువచ్చారని అరదాడి పోసియ్య తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న పింఛన్లను వెంటనే విడుదల చేయాలని మంత్రి మల్లాడి కృష్ణారావును, పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని ఆయన కోరారు. వృద్ధుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి, వారి ఖాతాల్లోకి పింఛన్ నగదును జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యావసరాలకు ఇబ్బంది పడుతున్న వృద్ధులకు ఈ జాప్యం పెద్ద భారంగా మారిందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు

## రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు




రావులపాలెం, జూన్ 22 (పల్లె వెలుగు దినపత్రిక) స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం ఫాదర్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోనసీమ రీజినల్ ఇంచార్జ్ నరేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల గౌరవం కలిగి ఉండి, క్రమశిక్షణతో చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవడమే విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఇచ్చే విలువైన బహుమతి అని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానమని, పిల్లల భవిష్యత్తు కోసం వారు చేసే త్యాగాలను విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కలలను నిజం చేసి, సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవడం ద్వారా వారికి గొప్ప గౌరవం అందించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్, సి ఇంచార్జ్ మూర్తి, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహంతో కోలాహలంగా సాగింది

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

### సర్వేకు సహకరించి ఓటరు నమోదు చేసుకోవాలి : గుబ్బల మూర్తి



కొత్తపేట, పల్లె వెలుగు జూన్ 22: ఓటు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించి ఓటు నమోదు చేసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు గుబ్బల మూర్తి పిలుపునిచ్చారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పర్యవేక్షణలో ఓటరు నమోదు కార్యక్రమం వేగంగా కొనసాగుతోందన్నారు. 136వ బూత్ పరిధిలో బీఎల్ఓ అశోక్, బూత్ కన్వీనర్ పోలిశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించారు. 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు చూపాలి: డీఆర్ఓ వెంకటనారాయణమ్మ

- పీజీఆర్ఎస్ అర్జీలపై అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలి
- 'రీ ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులను పూర్తిగా తగ్గించాలి
- కలెక్టరేట్‌లో ముగిసిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) వెంకటనారాయణమ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. అనంతరం వాటి సత్వర పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా సమర్థవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలి:**

ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్ఓ సూచించారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలన్నారు. ఒకవేళ సమస్యను వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని పరిస్థితులు ఉంటే, అందుకు గల కారణాలను పూర్తిగా వివరించడంతో పాటు, తీసుకోబోయే చర్యలపై కూడా అర్జీదారులకు ముందే అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

**నాణ్యమైన పరిష్కారాలే లక్ష్యం:**

పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" (సరిగ్గా పరిష్కరించని) కేసుల సంఖ్యను పూర్తిగా తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఆర్ఓ ఆదేశించారు. అధికారులు పీజీఆర్ఎస్ అర్జీలపై మరింత బాధ్యతతో వ్యవహరించాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలు, ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపించేలా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకటరమణారెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. లోకరాజు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి: కలెక్టర్ డా. ఏ.సిరి

- ఈ నెల 24న జొన్నగిరి జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్లాంట్‌ను సందర్శించనున్న ముఖ్యమంత్రి
- హెలిప్యాడ్, సభా స్థలిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24వ తేదీన జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. పత్తికొండ నియోజకవర్గం జొన్నగిరిలోని జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్లాంట్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో.. అక్కడ నిర్మిస్తున్న హెలిప్యాడ్, మైనింగ్ వ్యూ పాయింట్, బహిరంగ సభ ప్రాంగణం మరియు స్టాళ్ల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. హెలిప్యాడ్ కో-ఆర్డినేట్స్, లైటింగ్ తదితర సాంకేతిక అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు.

**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి:**

జొన్నగిరిలో జరిగే బహిరంగ సభకు సుమారు 5 వేల నుండి 10 వేల మంది వరకు ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సభా వేదిక నిర్మాణం, ప్రజలకు తాగునీరు, భోజన వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్, సీటింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. అధికారులు ఒకరితో ఒకరు పర్యవేక్షించుకుంటూ సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రతా పరంగా అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వివిఐపి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు తదితర అంశాలపై కలెక్టర్‌తో చర్చించి, పోలీసు సిబ్బందికి విధివిధానాలను ఖరారు చేశారు.

ఈ పర్యటన పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డ్వామా పీడీ నరసింహ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రదీప్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక కి జన్మదిన శుభాకాంక్షలు

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,,,,,





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 22 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ప్రజాసేవకు చిరునామాగా నిలిచిన బుట్టా రేణుక ని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి , నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి ఎమ్మిగనూరు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , నందవరం మండల ప్రధాన కార్యదర్శి కనకవీడు పేట శ్రీనివాస్ రెడ్డి ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుట్టా రేణుక ని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే నాయకురాలిగా, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే ఆత్మీయ నాయకురాలిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించే ప్రజానాయకురాలిగా బుట్టా రేణుక ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

***వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అధినేత ఆశయాల సాధనకు ఆమె అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.***

బుట్టా రేణుక ఆశీస్సులు పొందిన నాయకులు, ఆమెకు మరోసారి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

# రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో

**-ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి**



నందవరం పల్లె వెలుగు జూన్ 22 నందవరం మండలం ముగతి గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రైతులకు యూరియా పంపిణీ చేసి, వ్యవసాయ అవసరాలకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతే దేశానికి వెన్నెముక అని, రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, “అన్నదాత సుఖీభవ” వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ కురవ మల్ల య్య, మండల అధ్యక్షులు ఖాసిం వలి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు, సొసైటీ చైర్మన్ గోపాల్ ,రైస్ మిల్ నారాయణరెడ్డి , ఈరన్న గౌడ్ ,ఏడి ఏవోలు శివశంకర్, సరిత, సందీప్, పంచాయతీ సెక్రెటరీ రాజు, బాలరాజ్ రైతులు తదితరులు పాల్గొన్నారు





# అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

పల్లె వెలుగు (వాకాడు, జూన్ 22, సోమవారం) : వాకాడు మండలం కొండాపురం వడ్డిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యను అభ్యసించే విద్యార్థులకు సోమవారం అవసరమైన విద్యా సామాగ్రిని ఎంవి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు. విద్యార్థులతో వారి తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు, చిన్నారులకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వేసవి సీజన్లో వచ్చే అమ్మవారు చికెన్ ఫాక్స్ లాంటి వ్యాధులు రాకుండా హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జమ్మ, అంగన్వాడి సహాయకురాలు సాయమ్మ, 108 సిబ్బంది రాజేష్, మణెయ్య, కొండాపురం సబ్ సెంటర్ సిబ్బంది రవికుమార్, హరి కుమారి, అంగన్వాడి సహాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉపాధిపై నీలినీడలు.

**- శిల్పా సూపర్ మార్కెట్ ఉద్యోగుల్లో ఆందోళన.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని శిల్పా సూపర్ మార్కెట్ భవిష్యత్తుపై జరుగుతున్న ప్రచారం అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఎన్నో ఏళ్లుగా మార్కెట్‌లో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న మహిళా ఉద్యోగులు తమ ఉపాధిపై నెలకొన్న అనిశ్చితితో కన్నీటి పర్యంతమవుతున్నారు.
“ఈ ఉద్యోగమే మా కుటుంబానికి ఆధారం. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, వైద్య అవసరాలు అన్నీ ఈ జీతంపైనే ఆధారపడి ఉన్నాయి. మార్కెట్ భవిష్యత్తు ఏమవుతుందో తెలియక ఆందోళనగా ఉంది” అంటూ పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు..
స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం,దాదాపు 40 కుటుంబాలు నేరుగా ఈ ఉపాధిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మార్కెట్ కార్యకలాపాలపై వస్తున్న వార్తలు ఉద్యోగుల్లో భయాందోళనలను పెంచుతున్నాయి.
ఉపాధి కల్పించే సంస్థలు కొనసాగాలని,తమ ఉద్యోగ భద్రతపై స్పష్టత ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు. రాజకీయాలు,వివాదాలు ఎలా ఉన్నా సామాన్య ఉద్యోగుల జీవనోపాధికి భంగం కలగకూడదని అభిప్రాయపడుతున్నారు.
“మా కుటుంబాల భవిష్యత్తు గురించి ఆలోచించాలి. మాకు రాజకీయాలతో సంబంధం లేదు. ఉద్యోగం ఉంటేనే మా ఇళ్లు నడుస్తాయి” అని మహిళా ఉద్యోగులు వాపోయారు.
ఇప్పటికైనా సంబంధిత వర్గాలు స్పందించి,ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాలని,ఉపాధి భద్రతపై భరోసా కల్పించాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. ఉపాధి కోల్పోతామనే భయంతో గడుపుతున్న తమకు స్పష్టమైన హామీ అవసరమని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

*ఎఫ్ ఐ ఆర్ ఫారమ్‌లపై ప్రజల్లో గందరగోళం -- వెంటనే మార్గదర్శకాలు విడుదల చేయాలి: నంద్యాల ముస్లిం జేఏసీ”.*

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూన్ 15వ తేదీ నుండి చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమానికి సంబంధించి ప్రజల్లో తీవ్రమైన అయోమయం నెలకొన్న నేపథ్యంలో, నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (ఎన్ఎంజేఏసీ) తరఫున జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారికి పి జి ఆర్ యస్ ద్వారా వినతిపత్రం సమర్పించినట్లు కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాదీ తెలిపారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో బి ఎల్ ఓ లు ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేస్తున్నప్పటికీ, వాటిని ఎలా భర్తీ చేయాలి, ఏ వివరాలను నమోదు చేయాలి, ఏ పత్రాలను ఆధారంగా తీసుకోవాలి, 2002 ఓటరు జాబితా వివరాలను ఎలా నమోదు చేయాలి వంటి అనేక అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుండి పెద్ద సంఖ్యలో సందేహాలు వస్తున్నాయని, స్థానిక బి ఎల్ ఓ లను సంప్రదించినప్పటికీ వారికి కూడా అనేక అంశాలపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ముఖ్యంగా 2002లో ఓటు ఉండి ప్రస్తుతం పేరు లేని వారి పరిస్థితి ఏమిటి, 2002లో ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోయినప్పటికీ భారత పౌరులుగా ఉన్న వ్యక్తులు ఏం చేయాలి, ఫారమ్‌లో వివరాలను ఏ ఆధార పత్రాల ప్రకారం నమోదు చేయాలి వంటి ప్రశ్నలకు అధికారిక సమాధానాలు అవసరమని తెలిపారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, అవగాహన లోపం లేదా ఫారమ్ భర్తీలో జరిగే సాంకేతిక పొరపాట్ల కారణంగా ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదని ఎన్ఎంజేఏసీ స్పష్టం చేసింది. అలాగే ప్రస్తుతం ఒక్కో బి ఎల్ ఓ కు 1100 నుండి 1400 మంది ఓటర్ల వరకు బాధ్యతలు అప్పగించబడినట్లు తెలుస్తోందని, ఇంత భారీ పనిభారం మధ్య క్షేత్రస్థాయి పరిశీలనలు, ధృవీకరణలు మరియు ఫారమ్‌ల పరిశీలనలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అందువల్ల బి ఎల్ ఓ లకు అదనపు సిబ్బంది, సాంకేతిక సహాయం మరియు తగిన సమయం కల్పించాలని కోరింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల యంత్రాంగం తక్షణం జోక్యం చేసుకుని: ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేయాలని, ప్రజల సందేహాలకు అధికారిక వివరణ ఇవ్వాలని, మీడియా, పత్రికలు, కరపత్రాలు మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఫారమ్ భర్తీలో జరిగిన చిన్నపాటి పొరపాట్ల కారణంగా ఏ ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, బి ఎల్ ఓ లపై ఉన్న అధిక పనిభారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఓటు హక్కు పరిరక్షణలో ఎన్నికల యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, ప్రజలకు అర్థమయ్యే విధంగా వ్యవహరించాలని ఎన్ ఎం సి జె ఎం సి విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవాధ్యక్షులు ఎస్ఎండి అబులైస్, కో కన్వీనర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మస్తాన్, సిపిఐ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్, వెల్ఫేర్ పార్టీ అధ్యక్షులు అన్సర్ బాష మరియు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.





# ఒంగోలులో కదం తొక్కిన పొగాకు రైతులు.

## కనీస మద్దతు ధర కిలోకు రూ. 250 ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్.

**● పొగాకు గిట్టుబాటు ధరలకై భారీగా ట్రాక్టర్ నిరసన ర్యాలీ. ● అన్ని కంపెనీలు వేలంలో పాల్గొనేలా, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . ● లేని పక్షంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని. ● పొగాకు కొనుగోళ్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 1000కోట్లు కేటాయించాలి. ● కేంద్రంతో జరిపే చర్చల్లో వైస్ సంఘాల నేతలు రైతులను భాగస్వాములు చేయాలి . ● లేకుంటే విజయవాడ కేంద్రంగా ఆందోళన . ● ఒంగోలులో ఆందోళనలో పాల్గొన్న వేలాదిమంది రైతులు.**






పల్లె వెలుగు ఒంగోలు. :- పొగాకు గిట్టుబాటు ధర పై రైతులు గర్జించారు, వందలాది ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ చేపట్టారు. వేలాదిమంది రైతులు రోడ్లమీద కు తరలివచ్చారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందటం కార్పొరేట్ కంపెనీలు సిండికేట్ గా మారి రైతులను దగా చేయటంపై రైతులు గత రెండు నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు జి ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతుతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ... రాలిని అగ్రభాగ నుండి ముందుకు నడిపించారు. ఒంగోలులోని స్థానిక మినీ స్టేడియం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరై మాట్లాడుతూ పొగాకు కొనుగోలు కంపెనీల సిండికేట్ రాజకీయం, పొగాకు బోర్డు అలసత్వం వల్ల తీవ్రంగా నష్టపోతున్న పొగాకు రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉన్న మన వర్జీనియా పొగాకు రైతులకు ప్రస్తుత 2025- 26 సీజన్ లో కనీస పెట్టుబడులు, ఖర్చులు కూడా లభించడం లేదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీనత వల్ల రైతులు వేల కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘాలతో కనీస సంప్రదింపులు లేకుండా పొగాకు పై 28% నుండి 40% పన్ను లు వేయడం వల్లనే నేటి ఈ దుస్థితికి కారణమని పేర్కొన్నారు. సరాసరిన పొగాకు రైతుకు బ్యారెన్ కు రూ. ఐదు నుండి ఏడు లక్షల వరకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల స్కూల్ ఫీజు కూడా కట్టుకోలేని దుస్థితిలో నేడు రైతాంగం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు కొనుగోలుకు రూ. 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల బలవర్మణాలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 50,000 పొగాకు రైతులు కుటుంబాలు పొగాకు గిట్టుబాటు ధర కోసం నేడు రోడ్డెక్కుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు రూ. 16 లక్షల 50 వేల కోట్లు అప్పులు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం పొగాకు రైతుల కోసం కనీసం 1000 కోట్లు కూడా కేటాయించలేదా అని ప్రశ్నించారు. పొగాకు ఇగుమూతల ద్వారా కేంద్ర ప్రభుత్వానికిరూ. 60 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 22 వేల కోట్లు విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నప్పటికీ రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన ముఖ్యమంత్రి సమావేశంలో చంద్రబాబు నాయుడు కిలో పొగాకు ను రూ. 200కు తగ్గకుండా కొనుగోలు చేయిస్తామని పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కనీసం కిలోకు రూ. 250 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే మంత్రులు పొగాకు కొనుగోలు వ్యవహారంపై కేంద్రంతో నిర్వహించే చర్చల్లో సంయుక్త కిసాన్ మోర్చా ను, పొగాకు రైతులను భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు, నాయకులు జీవి కొండారెడ్డి, శ్రీకాంత్, మస్తాన్, రాజశేఖర్, కోటేశ్వరరావు,ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమారెడ్డి, కే వీరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయంతి బాబు, పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు లలిత కుమారి, కోడూరి నాంచార్లు, సిపిఐ జిల్లా నాయకులు ఆర్ రామకృష్ణ, లక్ష్మి, ఎం విజయ తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com